క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి

ఎల్.ఎన్.పేట: గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు అధికారులు, పంచాయతీ పాలకులు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. పలు సమస్యలను వివరించారు. దబ్బపాడులో వెలుగు సీఎఫ్ స్వయంశక్తి సభ్యులకు రుణాలు వచ్చిన సమయంలో ఒక్కొక్క సభ్యురాలి నుంచి రూ.100 వసూలు చేస్తున్నట్లు సర్పంచ్ ముద్దాడ మోహిని సభ దృష్టికి తీసువచ్చారు. దీనిపై విచారించి చర్యలు తీసుకుంటామని ఏపీఎం రవిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ పైడి లతశ్రీ, పీఆర్ జేఈ ఎన్.భాస్కరరావు, జెడ్పీటీసీ సభ్యుడు కిలారి త్రినాథులు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన



విద్యారిని అభినందిస్తున్న హెచ్‌ఎం, పీఈటీ, ఉపాధ్యాయులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని కరకవలస జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పిల్లా సునీల్ (10వ తరగతి) ఇటీవల నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో (ఫెన్సింగ్) సత్తా చాటారు. అండర్–17 విభాగంలో జరిగిన ఈ పోటీల్లో 3వ స్థానంలో నిలిచారు. సోమవారం పాఠశాల ప్రాంగణంలో పాఠశాల హెచ్‌ఎం పాలక రామారావు, పీడీ యశోద, ఉపాధ్యాయలు అభినందించారు.

నరసన్నపేట ఈఓగా చిన్నారావు



నరసన్నపేట: నరసన్నపేట మేజర్ పంచాయతీ ఇన్‌చార్జి ఈఓగా సవర చిన్నారావును జిల్లా పంచాయతీ అధికారి నియమించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ఇప్పటివరకు నరసన్నపేట ఈఓగా పనిచేసిన సింహాద్రి ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. నరసన్నపేట ఈఓ పోస్టు నెల రోజులుగా ఖాళీగా ఉంది. పాలనాపరమైన సౌలభ్యం కోసం జలుమూరు మండలం రావిపాడు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న చిన్నారావుకు ఈఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

రాష్ట్ర స్థాయికి మోడల్ స్కూల్ ప్రాజెక్టు



ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకుంటున్న విద్యార్థి రోహిత్

పాతపట్నం: జిల్లా స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్–2023 పోటీల్లో పాతపట్నం ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎ.రోహిత్, బి.ప్రీతమ్ ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిందని ప్రిన్సిపాల్ కె.వి.రత్నం సోమవారం తెలిపారు. ఇటీవల టెక్కలిలో ఈ పోటీలు నిర్వహించారన్నారు. సేంద్రియ వ్యవసాయం–పర్యావరణానికి వరం అనే ప్రాజెక్టు, పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్యం కోసం సామాజిక, సంస్కృతిక పద్ధతులు అనే ఉప అంశాలను ప్రదర్శించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

పులి సంచారంపై అప్రమత్తం



పులి పాదముద్రలను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

మెళియాపుట్టి: మండలంలోని రట్టిని గ్రామానికి అతిసమీపంలో ఉన్న మహేంద్రతనయ నది పరిసర ప్రాంతమైన (ఒడిశా) అమర గ్రామంలో పెద్దపులి పాదముద్రలు గుర్తించినట్లు అటవీశాఖ అధికారులు వెల్లడించారు. పాతపట్నం ఫారెస్ట్ రేంజర్ రాజశేఖర్‌తోపాటు సిబ్బంది, ఒడిశా అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి పులి పాదముద్రలు ఉన్నట్లు సోమవారం గుర్తించారు. మెళియాపుట్టి సరిహద్దుల్లోని అమర గ్రామ సమీపంలో పులి సంచరిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

హరహర మహాదేవ

- మార్మోగిన శివనామం
- శివాలయాల వద్ద బారులు తీరిన భక్తులు



మెళియాపుట్టి: పట్టుపురంలోని శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కార్తీక మాసం మొదటి సోమవారం కావటంతో శివాలయాల వద్ద తెల్లవారు జాము నుంచి భక్తులు బారులు తీరారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయాలను సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీలు పటిష్ట ఏర్పాట్లు చేశాయి. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

\- సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: ప్రత్యేక అలంకరణలో నీలకంఠేశ్వర స్వామి



ఎల్.ఎన్.పేట: కొత్తపేట శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు



హిరమండలం: పాత హిరమండలంలోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



నరసన్నపేట: సంత వద్ద ఉన్న దుర్గామల్లికార్జున స్వామి ఆలయంలో శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు



జలుమూరు: శ్రీముఖలింగంలో పూజలు అందుకుంటున్న మధుకేశ్వర స్వామి



బూర్జ: బూర్జ శివాలయంలో దర్శనాలు చేస్తున్న భక్తులు



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలోని శివాలయం వద్ద క్యూలో ఉన్న భక్తులు

సీఎం జగన్‌తోనే అభివృద్ధి



పొందూరు: తోలాపిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం సచివాలయాల పరిధిలో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలిపే డిస్‌ప్లే బోర్డులను సచివాలయాల్లో ఆవిష్కరించారు. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



ఎల్.ఎన్.పేట: రావిచెంద్రిలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: తామరాపల్లిలో బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస: చింతాడలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: ఎంఎల్‌పురంలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పోలాకి: ధీర్ఘాశిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తూరు: వసపలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి: పట్టుపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: పెద్దలంబలో సంక్షేమ పథకాల చార్ట్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



సరుబుజ్జిలి: పాలవలసలో అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు నాయకులు



ఆమదాలవలస రూరల్: కట్యాచార్యులపేటలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



పాతపట్నం: బూరగాంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జలుమూరు: పెద్దదూగాంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి ఇంటి వద్దకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని యంబరాం, బొడ్డవలస, ఎఫ్‌డీ పేట, బొరమాంబాపురం (గార్లపాడు) పునరావాస కాలనీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆయా గ్రామాల్లో అవగాహన కల్పించారు. పథకాలు అందటంలో సమస్యలు ఉంటే గ్రామ సచివాలయంలో ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరించటం జరుగుతుందన్నారు. సీఎం జగన్ అధికారం చేపట్టిన తరువాత మహిళలు, విద్యార్థులు, రైతులు, చేతి, కుల వృత్తులు చేసుకునే వారికోసం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చారని గుర్తుచేశారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీకి అండగా నివాలని కోరారు.



యంబరాంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, సర్పంచ్‌లు తొత్తడి మురళీకృష్ణ, ముగడ దివాకర్, రెడ్డి రామారావు, ఎల్.ఎన్.పేట, హిరమండలం, కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షులు కొల్ల కృష్ణ, ఏవీ సురేష్, చింతాడ సూర్యనారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, పార్టీ నాయకులు లుకలాపు సుధీర్, లోచర్ల మల్లేశ్వరరావు, శిమ్మ సాంబశివరావు, రెడ్డి లక్ష్మణరావు, కొల్ల రాము, ముద్దాడ లక్ష్మణరావు, బలగ గోవిందరావు, పెనుమజ్జి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల విగ్రహాల ఆవిష్కరణ



పార్వతుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: మండలంలోని బద్రి గ్రామంలో వంశధార కాలువ గట్టుపై ఆ గ్రామానికి చెందిన మెండ ప్రభాకరరావు, భవానీ దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన శివ, పార్వతుల విగ్రహాలను ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సోమవారం ఆవిష్కరించారు. వంశధార కాలువ గట్టు దగ్గర స్నానాలు చేసేందుకు వీలుగా మెట్లు, శివ, పార్వతుల విగ్రహాలను సుమారు రూ.4 లక్షలతో నిర్మించారు. విగ్రహానికి మెండ చంద్రశేఖరరావు దంపతులు పూజలు చేశారు.

సర్పంచ్ బొమ్మాళి అసిరమ్మ, మాజీ ఎంపీటీసీ మెండ సుమంగళి, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, మాజీ సర్పంచ్ పల్లి కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మెండ సూర్యనారాయణ, మజ్జి అప్పన్న, మెండ సుందరరావు, బైరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

నరసన్నపేట: గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. స్థానిక శాఖా గ్రంథాలయంలో ముగింపు సందర్భంగా పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం స్థానిక బోర్డు ఉన్న పాఠశాలలో నిర్వహించారు. హెచ్‌ఎం ఎస్.శ్రీనివాసరావు, లైబ్రేరియన్ చాయ్‌రతన్ తదితరులు పాల్గొన్నారు.

పోలాకి: మండల కేంద్రంలోని శాఖాగ్రంథాలయం అభివృద్ధికి స్థానికులు సహకరించాలని వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య కోరారు. పోలాకి గ్రంథాలయాన్ని సందర్శించారు. అక్కడి సమస్యలను గ్రంథాలయాధికారి కె.మాసన వివరించారు. గ్రంథాలయ ఆస్తి ఆక్రమణలకు గురికాడంతో మరుగుదొడ్లు నిర్మించలేకపోతున్నామని సర్పంచ్ మజ్జి రమణమ్మ, తూలుగు అశోక్ తదితరులు కృష్ణచైతన్య దృష్టికి తీసుకువచ్చారు. ఆక్రమణలు తొలగించి మౌలిక వసతులు కల్పనకు కృషిచేస్తామని కృష్ణచైతన్య హామీ ఇచ్చారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని ముందుకువచ్చిన పాఠకులకు అభినందించారు. మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, వైఎస్సార్‌సీపీ యువజన, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు రెంటికోట త్రినాథరావు, కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం: స్థానిక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాతపట్నంలోని పలు వీధుల్లో గ్రంథాయాలపై అవశ్యకతలపై సోమవారం ర్యాలీ నిర్వహించారు. కొరసవాడలో బుగత సూర్యనారాయణ గ్రంథాలయంలో ఉత్తమ పాఠకులను సర్పంచ్ జక్కర ఉమ సన్మానించారు. సారవకోట ఎంఈఓ ఎం.వి.రమణ, గ్రంథాలయాధికారి కాళ్ల రాజు, పీడీ శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



పోలాకి: గ్రంథాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ కృష్ణచైతన్య

హిరమండలం: పుస్తక పఠనం దిన చర్యలో భాగం కావాలని ఎంఈఓలు కె.రాంబాబు, టి.షన్ముఖరావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి కె.ఎర్రమ్మ అధ్వర్యంలో నిర్వహించారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

మెళియాపుట్టి: పుస్తకపఠనాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని ఎంపీడీఓ పడాల చంద్రకుమారి అన్నారు. మండల కేంద్రంలోని శాఖాగ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ ముగింపు వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి ఆర్.అనురాధ, ఎంఈఓలు దేవేంద్రరావు, పద్మనాభరావు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు: స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆటలు పోటీలు, చిత్రలేఖనం, వ్యాసరచన రంగవల్లిలుతో పాటు పలు రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి తెంబూరు ఇందిర అధ్యతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు గండివలస రత్నాలు, ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.

నేడు అక్కురాడలో గడపగడపకు మన ప్రభుత్వం

జలుమూరు: అక్కురాడలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మంగళవారం ఉదయం జరగనుందని ఎంపీపీ వాన గోపి సోమవారం తెలిపారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.

నేడు పెద్దలక్ష్మీపురంలో..

మెళియాపుట్టి: పెద్దలక్ష్మీపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు ఎండయ్య సోమవారం తెలిపారు. మెళియాపుట్టి నుంచి పెద్దలక్ష్మీపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఉంటుందన్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం



ఎమ్మెల్యే రెడ్డి శాంతిని సత్కరిస్తున్న మాజీ జెడ్పీటీసీ, సర్పంచ్

ఎల్.ఎన్.పేట: పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి యంబరాం గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వెలమల సుగుణ, యంబరాం సర్పంచ్ వెలమల గోవిందరావు దంపతుల ఇంటికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెళ్లారు. ఎమ్మెల్యేను వెలమల గోవిందరావు దంపతులు సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఎమ్మెల్యే వారిని కోరారు.

భూ తగాదా..

బూర్జ: మండలంలోని కొమ్మువలస గ్రామానికి చెందిన ఇరు కుటుంబాల మధ్య భూమి విషయంలో సోమవారం ఘర్షణ జరిగి కొట్లాటకు దారితీసింది. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. పీఎల్‌దేవిపేట గ్రామ రెవెన్యూ పరిధిలో గల 60 సెంట్లు వ్యవసాయ పొలం, దానిలో ఉన్న వరి చేను విషయంలో ఉప సర్పంచ్ గండివలస వెంకటరావు, హోమ్ గార్డు గండివలస యరుకునాయుడు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగి కొట్లాటకు దారితీసింది. ఇరు కుటుంబాలకు చెందిన వారికి గాయాలయ్యాయి. వెంకటరావు కుటుంబ సభ్యులను మన్యం జిల్లా పాలకొండ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. యరుకునాయుడు కుటుంబ సభ్యులను శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. రిమ్స్ ఔట్ పోస్టువారు ఇచ్చిన సమాచారం మేరకు ఇరు కుటుంబాలపై కేసు నమోదు చేసినట్లు బూర్జ ఎస్సై బి.అశోక్‌బాబు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.



గాయపడిన వెంకటరావు కుటుంబ సభ్యులు